# కామెడీ కథ

పోడూరి కృష్ణకుమారి

# శివశివ మూర్తివి గణనాధా

బయటినించి వినబడుతున్న గొడవ గౌరీదేవిలో కంగారు పుట్టించింది. చేస్తున్న స్నానం గబగబా అర్ధాంతరంగా ముగించి ఆదరాబాదరాగా బట్టలు చుట్టబెట్టుకుని బయటకొచ్చి చూసింది. తన ముద్దుల ఏకైక సుపుత్రుడు బాలగణేశం, చేతిలో పోలీసులా ఠీలా చిన్నకర్ర పట్టుకుని తండ్రిని ఏకంగా తండ్రినే తరుముతున్నాడు. ఆ దృశ్యం చూసే ముందు కొయ్యబారిపోయి తరువాత తేరుకుని "ఒరేయ్! ఒరేయ్! ఏవిట్రా ఆ పని? ఆగు ఆగు" అంటూ వెంటబడి వాడిని పట్టుకుని భర్త కైలాసాన్ని రక్షించింది.

"నీ స్నానం అయిపోయిందా? ముందు బొట్టెట్టుకోవే" అంటూ దేవుడి గూట్లోంచి కుంకుంభరిణ పట్టుకొచ్చి తల్లి నుదుటిమీద ఇంత మెత్తి "జయ మంగళ గౌరీ దేవి" అంటూ పాట లంకించుకున్నాడు బాలగణేశం.

"ఠాఠ్ నోర్మూసెయ్! మా అమ్మ పుటకల్నాటి పాట. అదోటి నేర్చుకొచ్చావ్! ఆపు పాటాపు" అని కేకలు పెట్టి వాడి నోరు మూయించింది గౌరీదేవి.

"ఒఖ్ఖటిచ్చుకో వెధవని!" కోపంగా కేకెట్టాడు కైలాసం వాడికి బాగా దూరంగా నిలబడి.

"ఎందుకురా గాడిదా? ఎందుకు నాన్ననలా తరుముతున్నావ్? అయినా మీరేమిటీ? వాడి చేతిలో కర్రలాగవతల పారేసి వీపు విమానం మోగించక ఆ పరుగులేమిటీ?" కొడుకునీ మొగుడినీ ఏకమొత్తంగా దులిపేసింది.

"నాకసలు ఛాన్సిచ్చాడుటే? షేవింగు కోసం వేణ్ణీళ్ళు తీసుకుందామని ఇలా పెరట్లో బాయిలర్ దగ్గర కొచ్చానో లేదో కర్రుచ్చుకుని మీద పడ్డాడు. హడిలి చచ్చాను. సడన్‌గా వీడికే పిచ్చెక్కిందోనని. అసలు ఉపాయం తోచనిస్తేనా?" తల్లీకొడుకుల టీముకి దూరంగా చిందుల్తొక్కుతూ కబడ్డీ కూత పట్టిన వాడిలా ఆయాసపడ్డాడు కైలాసం.

కొడుకు చేతిలోంచి లాగిన కర్రముక్కతో వాడి వీపు మీదే ఒక్కటి వడ్డించి "ఎందుకురా అడ్డగాడిదా, అలా రెచ్చిపోతున్నావ్?" అంది.

తల్లీ తండ్రీ అంతలా ఆ వేళ, ఆయాసాలు పడుతున్నా చలించకుండా నిలబడి చిరునవ్వులు చిందించుకుంటూ.

"మరి నువ్వు స్నానం చేస్తున్నప్పుడు నాన్న ఇటువైపు రావచ్చేమిటీ? అలా వస్తే యుద్ధం చెయ్యాల్సిన డ్యూటీ నాది కదా?" అన్నాడు ఎనిమిదేళ్ళ బాలగణేశం.

బిత్తరపోయి చూస్తున్న తల్లిని చూసి "నువ్వసలే గౌరీదేవివి, నేనేమో బాలగణేశాన్నాయె! మరి నాన్న కైలాసాన్నిటు రానివ్వకూడదు కదా?" అన్నాడు సర్కస్‌లో ఏనుగులా తలకాయని స్లోమోషన్‌లో అటూ ఇటూ ఊపుతూ. వాడు సరిఘ్ఘా వినాయక చవితినాడు పుట్టాడు. మరంచేత తను వినాయకుడి అపరావతారమే అనుకుంటుంటాడు. మరంచేత గౌరీదేవి స్నానం చేస్తున్న వైపు నాధుడు కైలాసం వెళ్ళకుండా అడ్డుకుని యుద్ధం మొదలెట్టాడన్నమాట.

"తంతాను వెధవా! పిచ్చి ముదురుతోంది. పెరట్లోకి నాన్నొస్తే ఏం? నీళ్ళగదికి తలుపులూ గొళ్ళాలూ తగలడ్డాయిగా? అయినా నువ్వేమన్నా నిజం వినాయకుడివా? నేనేమన్నా నిజం గౌరీదేవినా?" ఎందుకైనా మంచిదని వాడి వీపుమీద మరో రెండు దిట్టంగా వాయించి "ఫో. ఇంక స్కూలుకు దయచెయ్యి. చేసిన నిర్వాకాలు చాలు" తరిమేసింది.

"ఒర్నాయనో! అదరగొట్టేసాడు కదే! వీడినింక ఏ మానసిక వైద్యుడికో చూపించాల్సిందే" తన వీపుమీద తనే తట్టుకుంటూ అన్నాడు కైలాసం.

"సదేలెండి. వాడికి తగ్గవారే మీరూను. ఆ పరుగులేంటి? ఆ చిందులేంటి?" విసుక్కుని వంటింట్లోకి నడిచింది.

ఇంత టిఫిను కతికి ఆఫీసుకి పోయిన కైలాసం బాలగణేశం నిద్రపోయాడని కన్ఫర్మ్ చేసుకున్నాక గానీ మళ్ళీ ఇల్లు చేరలేదా రాత్రి.

ఆరోజు మధ్యాహ్నం అన్నగారు వైకుంఠానికి కబురుపెట్టింది గౌరీదేవి. "ఈ పిల్లాడితో చచ్చిపోతున్నానురా అన్నయ్యా. తనేదో నిజంగానే వినాయకుడిననుకుంటున్నాడు. ఇవాళ ఇంట్లో నానా యాగీ అయిందిరా" అంటూ చెప్పుకొచ్చింది.

"గణపతి నవరాత్రులొచ్చాయంటే వాణ్ని అస్సలు పట్టలేం. ఆ పందిళ్ళలోనే మకాం నిమజ్జనం అయ్యేదాకా. ప్రసాదాలే తిండీ. అక్కడే నిద్ర. ఇంక రాత్రి మీ బావగారు రిక్షా వేసుకు వెళ్ళి వాడెక్కడపడి నిద్రపోతున్నాడో చూసి రిక్షాలో వేసుకు తీసుకు రావడం. ఈ లెక్కన పిల్లాడు అసలు పిచ్చాడైపోతాడేమోనని భయం వేసేస్తోంది"

"నువ్వలా బెంబేలు పడకే అమ్మాయ్! నేనేదో ఉపాయం ఆలోచిస్తా. వాడిని దార్లోకి తీసుకొచ్చే పూచీ నాది. సరేనా?" ధైర్యం చెప్పాడు వైకుంఠం.

ఆరోజు అర్ధరాత్రి వైకుంఠం బాలగణేశం మంచానికెదురుగా గోడమీదున్న వినాయకుడి కేలెండరు మీదకి టార్చి ఫోకస్ చేసి, అతని చెవి దగ్గర "భక్తా!" అన్నాడు గొంతుమార్చి.

మత్తుగా కళ్ళు తెరిచిన గణేశానికి గోడమీద గణేశుడు వెలిగిపోతూ కనిపించాడు.

చెవిలో మావ "భక్తా! భక్తంటే నా స్టోరీలో ప్రతి ఎపిసోడు రీప్లే చెయ్యడం కాదు. క్లాసులన్నీ ఫస్టున పాసయి నాపేరు నిలబెట్టు. మంచి చదువు, ఉద్యోగం సంపాదించి భక్తాగ్రేసరుడిగా నిలిచి నీ భక్తిని నిరూపించుకో. అప్పుడే నేను సంతోషిస్తాను. లేకపోతే షించను. నన్ను సంతోషపెట్టి భక్తి నిరూపించుకో..రూపించుకో..పించు..చుకో..కో.. ఓ" అంటూ స్లోగా గొంతు తగ్గించి మంచం కిందికి ఫేడవుట్ అయిపోయాడు వైకుంఠం మావ. బాలగణేశం మళ్ళీ నిద్రలోకి ఫేడవుట్ అయిపోయాడు.

తెల్లారి లేచాక తనకి రాత్రొచ్చింది "కలా? మిరకిలా?" అని ఆలోచించాడు. "రెండూను" అని ఆ చిన్ని బుర్ర తీర్మానించేసింది.

ఆరోజు నుంచీ తుచ్ఛమానవుల ముందు వినాయక లీలలు ప్రదర్శించడం మానేసి ఆయన తనకిచ్చిన సందేశం ప్రకారం చదువుమీద ధ్యాస నిలిపాడు. అంచెలంచెలుగా ఎదిగి అన్ని క్లాసులూ పాసయి మంచి ఉద్యోగం కూడా సంపాదించేసాడు. మరింకాలస్యం ఏముంది? పెళ్ళి సంబంధాలు కూడా వెతుక్కుంటూ వచ్చాయి.

ఓ పిల్ల తండ్రి పెళ్ళి చూపులకాహ్వానించడానికొచ్చి తనని తాను పరిచయం చేసుకుని, "నాకిద్దరమ్మాయిలండి. పెద్దమ్మాయి సిద్ధీశ్వరి, చిన్నమ్మాయి బుద్ధీశ్వరి" అంటూ కుటుంబ చరిత్ర చిట్టా మొదలెట్టాడు. బాలగణేశం పరవశించిపోయాడు. తనకిరువైపులా సిద్ధి, బుద్ధి కూచున్నట్టు తను ఇద్దర్నీ ప్రసన్న వదనంతో ఈక్వల్‌గా

కరుణిస్తూ కాపురం చేస్తున్నట్టు ఇన్స్టెంట్‌గా తీయటి కలలోకి జారుకున్నాడు. ఇంతలో, "సిద్ధీశ్వరికి కిందటే డాదే పెళ్ళి చేసానండి" అన్నాడు పిల్లతండ్రి.

"ఇంకా నయం నోరు జారాను కాను" అని ఎల ర్టుగా కూచున్నాడు బాలగణేశం. పిల్లతండ్రి పిల్ల ఫోటో వివరాలు ఇచ్చి పెళ్ళిచూపులకు ఆహ్వానించి చక్కాపో యాడు.

పెళ్ళిచూపుల్లో సిద్ధీశ్వరి కేసి జాలిగా చూస్తూ బుద్ధీ శ్వరిని సరిగ్గా చూడకుండానే బుద్ధిగా తలూపాడు. పెళ్ళిలో సిద్ధీశ్వరి భర్త పేరు వినాయకరావ్ అని తెలుసు కుని 'పోన్లే' అనుకుని తృప్తిపడ్డాడు. బుద్ధీశ్వరితో బాలగ ణేశం కాపురం మూడు కుడుములూ ఆరు ఉండ్రా ళ్ళుగా పచ్చగా పత్రిలా సాగిపోతోంది. వెలక్కాయలు కట్టిన పాలవెల్లిలా ఇల్లు పొందిగ్గా సద్దుకుంది బుద్ధీ శ్వరి.

'పురాణాల్లో ఎక్కడా వినాయకుడికి పిల్లలు పుట్టిన దాఖలాలు చదవలేదు. తీరా బుద్ధీశ్వరి కడుపునో కాయ కాస్తే ఏం పేరు పెట్టాలబ్బా?' అన్న టెన్షన్ తప్ప మరే దిగులూ లేదు బాలగణేశానికి.

తీరా తన కడుప్పండి పిల్లో పిల్లాడో పుడితే భర్త వినాయకుడి భక్తిలో మునిగి, 'ఆడపిల్లైతే మూషికబాల అనో, మగపిల్లాడైతే బాలమూషికం' అనో పేరు పెట్టే స్తాడేమోనన్న భయం తప్ప ఇంకేం వర్రీ లేని కాపురం బుద్ధీశ్వరికి బాగా నచ్చింది.


ఇలా గణపతి నవరాత్రుల పందిర్లో రికార్డింగు డాన్సులా కాపురం సరసంగా సాగుతుండగా వినాయ కచవితి రానే వచ్చింది. చవితికి రెండ్రోజుల ముందు సిద్ధీశ్వరి వినాయకరావు సమేతంగా చెల్లెలింటికొ చ్చింది. "ఈసారి వినాయకచవితి మా ఇంట్లో చేసు కుందాం రండే బుద్ధీ! మరిదిగారూ! కాదనకండీ" అంది అవుననడానికి ఆత్రపడిపోతున్న బాలగణేశంతో. "ప్రొద్దున్న పూజ, సాయంత్రం మీ బర్త్ డే సెలబ్రేట్ చేద్దాం" అంది.



"ఎందుకండీ మీకు శ్రమ" అన్నాడు బాలగణేశం వినయం అభినయిస్తూ.

"అయ్యో! శ్రమేంవుందండీ? మీరు రావాలి" అని వినాయకరావు తనవంతు డైలాగు తను వదిలాడు.

"ఈ రొటీన్ డైలాగులెందుకూ? అక్కా వాళ్ళింటికి మనం వెడుతున్నాం. వెడుతున్నాం" అని చిందులేసింది బుద్ధీశ్వరి. వెళ్ళారు. బాలగణేశం ఆధ్వర్యంలో పూజ బ్రహ్మాండంగా జరిగింది. సాయంత్రం పెద్ద ఉండ్రాయి షేపులో ఉన్న కేకు కట్ చేయించి గణేశం పుట్టిన్రోజు ఘనంగా జరిపారు.




## వెళ్లనంటే వెళ్లను

**బాలీవుడ్** భామ అమృతారావు ఆమధ్య విదేశాల్లో షూటింగ్‌కని వెళ్లినప్పుడు తన ఫ్రెండ్స్‌తో కలిసి స్ట్రిప్టీజ్ బార్‌కెళ్లిందిట. ఇందులో డాన్సులు చేసే సుందరాంగులు నృత్యం చేస్తూ తమ దేహాలపై నుంచి ఒక్కటొక్కటిగా దుస్తుల్ని వదిలేసి నేకెడ్‌గా దర్శనమిస్తారు. ఇలాంటి డాన్సు చూడ్డానికి వెళ్లడం అమృతా లాంటి ఇండియన్ గాళ్‌కి చెయ్యకూడని సాహసం లాంటిదే. అయితే ఆరోజు అలా వెళ్లొచ్చాక జన్మలో అలాంటి పిచ్చిపని ఇంకెప్పుడూ చేయనని తన సన్నిహితుల దగ్గర వాపోయిందిట.



ఆ రాత్రి గణేశం ఇంట్లో ఎవరూ లేరనుకుంటే పప్పులో కాలేసినట్టే. మన బాలగణేశం తోడల్లుడింట్లో గుర్రుపెట్టి నిశ్చింతగా నిద్రపోతున్న సమయంలో గణేశం ఇంటినో దొంగ విజిట్ చేసాడు. అప్పుడు మరందరూ నిద్రపోతున్నారు కాబట్టి ఎవరికీ తెలియనేలేదు.

తెల్లారీ తెల్లారంగానే ఇరుగుపొరుగుల మధ్య సత్సంబంధాలు నెలకొల్పాలన్న సదుద్దేశంతో కప్పుడు కాఫీపొడి అప్పుచ్చుకుందామని పక్కవాటా పిన్నిగారొచ్చారు. తలుపులన్నీ తీసున్న ఇంట్లో బుద్ధి, బాలగణేశం మైనస్సయిపోయారని కనిపెట్టింది పిన్నిగారు. వెంటనే వార్త అన్ని వాటాల్లోకి పాకిపోయింది.

ఇంటాయన గణేశం సెల్లుకి ఫోను కొట్టి "నీవాటా ఇంట్లో దొంగలు పడ్డారు. స్ట్రెయిటీమీడియెట్లీ" అన్చెప్పేసాడు. సిద్ధి, వినాయకం, బుద్ధి, గణేశం, స్కూటర్లు ఆఘమేఘాల మీద తోలుకుంటూ వచ్చిపడ్డారు.

కొత్త ప్రపంచ వింతల లిస్టులో గణేశం ఇల్లు ఫస్టుగా నిలిచిందన్న వార్త విన్న వాళ్ళలా ఇరుగు పొరుగు జనాభా గణేశం వాటా ముందు చేరి కనబడినంతమేరా కళ్ళింతింత చేసుకు చూస్తున్నారు.

"గణేశం వచ్చాడొచ్చాడం టూ" దారిచ్చారు. గణేశం తుర్రున లోపలికి పరిగెత్తి పూజగదిలో వినాయకుడి విగ్రహం క్షేమంగా ఉందో లేదోనని చూసాడు. ఉంది. సంతోషంతో పూనకం వచ్చినవాడికన్నా స్పీడుగా ఊగిపోయాడు.

అప్పటికే ఇల్లంతా ఆక్రమించేసి కారణం తెలియకుండా కలయతిరిగేస్తున్నారు కొందరు కానిస్టేబుళ్ళు.

"ఏమేం పోయాయో లిస్టు చెప్పండి" అన్నాడు కానిస్టేబులు కటకటాలు.

"ఏవీ పోలేదు" అన్నాడు భక్తి బుర్ర నిండా నిండి మతిపోయిన గణేశం.

"మీ తలకాయ. దెయ్యమంత టీవీపోతే ఏం పోలేదంటారేంటీ? బుద్ధిలేదా?" కేకలేసింది బుద్ధీశ్వరి.

"ఓ పోయిందా?" అన్నాడు ట్రాన్స్‌లోంచి బయట పడి.

"డీవీడీ ప్లేయరు? అదీపోయింది. అసలు సీడీలు, డీవీడీలు ఏవీ? అవీ పోయాయి" కెవ్వు కెవ్వున కేకలు పెట్టింది బుద్ధి.

"సరే. సరే. అల్మైరాలు, బీరువాలు అన్నీ చెక్ చేసుకుని ఇంకేం పోయాయో లిస్టురాయండి" పురమాయించాడు ఎస్సై బీర్ బేడీ. బెడ్రూములోకి ఒక్క పరుగుతీసింది బుద్ధి.

అన్ని బీరువాల తలుపులూ బార్లా తెరిచున్నాయి. బట్టలన్నీ చిందరవందరగా గదంతా పడున్నాయి.

"అయ్యో! నా పెళ్ళి పట్టుచీరలే అక్కా, అన్నీ పట్టుకుపోయాడు దొంగవెధవ. కనీసం ఇరవై వేలు!" గుండెలు బాదేసుకున్నారు సిద్ధి, బుద్ధి.

"రాయండి, లిస్టు రాయండి" హడావిడి పెట్టాడు బీర్ బేడీ. గణేశం పెన్నూ పేపరూ పట్టుకున్నాడు.

"మీరిల్లారండి" పిలిచింది బుద్ధి.

గణేశం వెళ్ళాడు. "చూడండి" అంది. చూసాడు. జరిగిన ఘోరమేంటో బోధపడలేదు.

"అవేనండీ 'అవి' పోయాయి" గుసగుసగా అంది బుద్ధి.

"ఏవి? ఏవి పోయాయి?" డబుల్ గుసగుసగా పెదాలు కదిపాడు గణేశం.

బుద్ధి మూడుసార్లు సుతారంగా అట్టే దెబ్బ తగలకుండా నుదుటిమీద కొట్టుకుని, "అవేనండీ మన పెళ్ళికిముందు మనం రాసుకున్న ప్రేమలేఖలు" అంది గుసగుస టోన్ కంటిన్యూ చేస్తూ.

"ఏ దొంగ వెధవ చేతుల్లో పడ్డాయో!" అని వాపోయింది.

"పోన్లే ఏం చేస్తాం మళ్ళీ రాసుకోవచ్చులే గుర్తున్న మేరకు" ఓదార్చబోయాడు.

"మహాప్రభో! మీరలా హాల్లోకెళ్ళి

కూహోండి బాబూ!" మొగుణ్ణి తరిమేసింది. బావ పర్యవేక్షణలో, అక్క సాయంతో లిస్టు తయారుచేసింది. బీర్ బేడీ, కటకటాలు లిస్టు పుచ్చుకుపోయారు.

వారం గడిచిపోయింది. రామ విగ్రహాలు దొరికిన త్యాగరాజస్వామిలా సంతృప్తిగా ఉన్నాడు గణేశం తన వినాయకుడు దొంగల బారిన పడనందుకు. ఓ రోజు పోలీసు స్టేష నుకి రమ్మని కమ్మని పిలుపొచ్చింది. ఇంకే ముంది మన సామాను దొరికేసుంటుందని ఆనందంగా వెళ్ళారు గణేశం, బుద్ధి. ఓ మహాభారీ విగ్రహాన్ని చూపించి "ఈడేనండి మీ ఇంటికన్నమేసింది" అన్నాడు కటక టాలు. భారీకాయం వైపు తేరిపార చూసిన గణేశం "ఒరే! నెల్రాజు! నువ్వట్రా!" అని కేకెట్టాడు. "ఏటి? ఈడూ నీ గ్యాంగోడేనా?" అని ఆశ్చర్యపో యాడు కటకటాలు.

"యహ! ఈ బక్కోడు మన గ్యాంగేటీ?" అస హ్యంగా మొహం పెట్టాడు నెల్రాజు.


"నేన్రా నెల్రాజు! ఐదో క్లాసులో నీ క్లాసుమే ట్ని" గోలెట్టాడు గణేశం.

"ఇన్నావుగా? మన క్లాసుమేటంట మనకి గుర్తులేదనుకో!"

"మరికేం? మొహమాట పడకుండా నీ క్లాసుమేటింట్లో ఏవేం లాగావో లిస్టు చెప్పెయ్" అన్నాడు కటకటాలు.

"ఈడింట్లో ఏమున్నా యని లిస్టు చెప్పటానికి? చెప్పుకుంటే సిగ్గు చేటు. రేత్రి పదకొండు గంట లేల ఎల్లానా? ఇల్లంతా ఎతికా, అంత దరిద్రగొట్టు నా సర్వీసులో ఎప్పుడూ సూడలా. ఇల్లంతా ఒకటే సామాను! టీవీలు, గీవీలు, బట్టల మిషన్లూ, అంట్ల మిషన్లూ! నో క్యాష్! ఇల్లు తిరగ తోడేసినా ఒక్క పది రూపాయల్నో టుగ్గతిలేదు. అదేం దరి ద్రవో!"

"ఏయ్! మాటి మాటికీ దరిద్రం అనకు. మా ఆయన బేంకాఫీసరు. మా క్యాషంతా బ్యాంకులోనే ఉంటుంది" పౌరు షంగా నెల్రాజుని అడ్డుకుంది బుద్ధి.





"ఓ యబ్బో! పతివొర్తమ్మ తల్లి!" వెటకా రంగా చేతులెత్తి దణ్ణం పెట్టాడు నెల్రాజు. కటకటాల వైపు తిరిగాడు.

"అందుకే అల్లతో ఇల్లాగ్గాదన్చెప్పి ఈ పతివొర్తమ్మ పట్టుచీరలు మూటగట్టా. ఇంక ఉన్న వాటిల్లో పనికొచ్చేది టీవీయే కదాని దాన్ని లేపుకొచ్చా. అవున్తెస్తే మరి దూడ కూడా వస్తదికదా? టీవీతోపాటు డీవీడీ అన్నమాట!" తన చమత్కారానికి తనే మహదానందపడిపోతూ పళ్ళికిలించాడు.

ఇంక ఆ రోజు నుంచీ మొదలయ్యాయి మన బాలగణేశం పాట్లు. "నెల్రాజు దగ్గర దొరికిన వొస్తువొకటి గుర్తుపట్టాలి అర్జెంటుగా రావయ్యా మగడా" అని పోలీస్టేషన్నుంచి ఫోను రావడం. గణే శమూ బుద్ధీ పాలోమని పోలీస్టేషనుకి పోవడం. గణేశం శలవుపెట్టీ, బుద్ధీశ్వరేమో చేస్తున్న వంట అపేసి, స్టౌ ఆర్పేసి. ఇంకారోజుకి హోటలు కూడే. బుద్ధీశ్వరికి 'అవి' దొరుకుతాయేమోనని ఆశ.'అవి' దొరికాయని పోలీసులు చూపించినా గణేశం గుర్తు పట్టలేడేమోనన్న అనుమానం. ఇలా పోలీస్టేషను పిక్నిక్కులోరెండయ్యేసరికి పాతిక స్టీలు గ్లాసులు వీళ్ల పెళ్లికొచ్చిన గిఫ్టులెండి "చోర్ పాయింట్" టిఫిన్ సెంటర్లోనూ, టీవీ పేకాట క్లబ్బుల్లోను అమ్మేసి డివిడి ప్లేయరు సొంత చెల్లెలికి పెళ్ళికా నుకగా ఇచ్చి డివిడిలు మటుకు తను అట్టేపెట్టేసు కున్నానని నెల్రాజు చెప్పేసాడు.

"మరి 'అవి' 'అవేం' చేసాడో అడగండీ" మొగుడ్ని మోచేత్తో పొడిచి గుసగుసలాడింది బుద్ధీ శ్వరి.

"ఆయనేం చెప్తాడమ్మా. పతివొర్తమ్మా! నన్నడుగు నేన్చెప్తా. 'అవి అవి' అని నువ్వు గింజుకుంటున్నది దేని గురించో నాకర్థమైందిలే. నీ మొగుడి కరదం కాదు. అక్కడంత లేదు. ఎవరో డిట్టేషను చెప్తే



## టైమ్ రావాలిగా!

భూమిక-స్నేహ ఇద్దరూ దాదాపు ఒకే వయసువాళ్లు. ఈమధ్యనే భూమిక మనసుపడిన వాడిన మనువాడింది. పెళ్లి తర్వాత సినిమాల్లోనూ కంటిన్యూ అవుతోంది. మరి స్నేహ మాటేమిటి? అని ఓ ఆసామీ ఆమె తల్లి దగ్గర ఈ ప్రస్తావన తీసుకొచ్చాట్ట. దీనికి స్నేహ తల్లి 'స్నేహకి తగిన వరుడ్ని మేము అన్వేషిస్తూనే వున్నాం. తగిన సంబంధం రావాలేగానీ పెళ్లిచేయడానికి మేం రెడీ' అందిట. అయితే పెళ్లి తర్వాత స్నేహ కూడా భూమికలాగే సినిమాల్లో కంటిన్యూ అవు తుందో లేదో అనే సంగతి తెలీదు మరి.

రాసేసుంటాడు. ఆడి రైటింగేనా? కానీ యమా ఉండా యిలే. పైన పేరు మార్చి కింద నా పేరు, నా ఏలిముద్రా ఏసి గర్లపెండుకి పంపానసుకో. సావిరంగా! గరల్సంతా కాళ్ళబేరమే! ఆళ్ళల్లో ఒక్కోళ్ళని ఒక్కో పాలి కొట్టుకొచ్చిన కార్లో ఏసుకు తిప్పతా ఉంటే సొరగం!! చెప్పొచ్చేదేటంటే పత్రివోర్తమ్మా, 'అయి' మటుకు అడగమాక."

పేద్ద గొంతేసుకు నెల్రాజిచ్చిన లెక్చరుకి బిక్క చచ్చిపోయి సిగ్గుతో కుంచించుకుపోయింది బుద్ధీశ్వరి. అప్పటికి ట్యూబు వెలిగింది బాలగణేశానికి.

"అవంటే 'అవా?' ఒరేయ్ నెల్రాజు ఇచ్చెయ్ రా. ఒరేయ్! ఇప్పుడు గుర్తొస్తోంది. అప్పట్లో మీ నాన్న ఎస్సైచేసి రిటైరయ్యాడు కదరా? మరి నీకేంట్రా ఈ బుద్దులు?" ఏడుపుగొంతుతో అడిగాడు.

"మరదే బాబూ! బాబు పోలీసోడయ్యాడు కాబట్టే ఎరైటీ కోసం మనం ఈ పొపెచనులో కొచ్చాం" గర్వంగా కాలరెగరేసి దులిపాడు నెల్రాజు.

"ఈ టీవీ మాదే. ఆ టేబుల్లైటూ మాదే. ఈ పేపరు వెయిటు మాదే. ఆ చీరలన్నీ నావే గానీ, ఛీ ఇంక నేకట్టుకోను వాడ్నే ఉంచుకోమనండి" అని నెల్రాజు కొట్టుకొచ్చిన వస్తువులు గుర్తుపట్టడమయ్యాక ఇంక కోర్టు ప్రహసనం మొదలయింది.

తేరగా దొరికాడు కదా అని నెల్రాజు తన తరఫున చెవలాయగారిని పెట్టుకున్నాడు. చెవలాయంటే చెట్టువదలని లాయరన్నమాట. ఆయన పట్టా పుచ్చుకుని కోర్టు ఆవరణలో ఓ చెట్టుకింద సెటిలయ్యాక మళ్ళీ లేవాల్సిన అవసరం రాలేదుట ఇప్పటిదాకా. ఆయనింత వరకూ కోర్టు అంతర్భాగం ఎలా ఉంటుందో చూసే అవకాశం కూడా రాలేదు. మరంచేత చెవలాయగా బాగా ప్రసిద్ధి చెందాడు.

ఆయన మొదటిసారి కోర్టులో అడుగుపెట్టిన ఆనందంతో మూసుకుపోయిన కళ్ళని బలవంతాన తెరిచి "అర్ధరాత్రి పదకొండింటికి నీ ఇంటి తలుపులెందుకు తెరిచుంచావ్?!" అని బాలగణేశాన్ని ప్రశ్నించాడు.

"అబ్జెక్షన్ యువరానర్. పదకొండు గంటల వేళ అర్ధరాత్రవదు. నా క్లయంటు తలుపులు తెరవలేదు. ఆయన క్లయంటే తెరిచాడు" అన్నాడు గణేశం తరపు లాయరు.

"అబ్జెక్షన్ సస్టెయిన్డ్" అన్నారు జడ్జీగారు గంభీరంగా నవ్వాపేసుకుని.

"అసలీ వస్తువులు నీవే అని నీకెలా తెలుసు?" అనడిగాడు చెవలాయ.

"నావి కాబట్టి" క్లుప్తంగా జవాబిచ్చాడు గణేశం.

"నెల్రాజే దొంగని నీకెలా తెలుసు?"

"తెలీదు"

"మరతనిమీద కేసెందుకు పెట్టావ్?"

"నేను కాదు పోలీసులు పెట్టారు"

"సరే. ఇంకా చాల్లే చెవలాయగారూ" అని శల్యపరీక్ష నాపి 'చెవలాయగారూ తమరు నా ముందుకు రావడం ఆరంభం కాదిది ఆఖరు' అనుకుంటూ సదరు నెల్రాజుకు శిక్షేసేసి, సదరు బాలగణేశం తన వస్తువులు తను పట్టుకుపోవచ్చని జడ్జిమెంటిచ్చేసారు జడ్జిసాబ్.

"ఒరే నెల్రాజు, 'అవి' ఇచ్చేయ్ రా" పోలీసుల్తో పోతున్న నెల్రాజునడిగాడు గణేశం.

"జైల్లో కూచుని ఆటికి కాపీల్రాయాల. మరక్కడ నాక్కాలచ్చేపం అయ్యేగా? ఇహిహ్హిహ్హి" అన్నాడు నెల్రాజు.

"ఎస్సయ్యన్నయ్యగారూ! 'అవి' కూడా ఇప్పించెయ్యండి ప్లీజ్" బతిమాలింది బుద్ధీశ్వరి.

"ఏంటమ్మా అవి?" రహస్యం విప్పింది.

"వార్నీ!" నెల్రాజుగాడి సరసహృదయానికి ఆశ్చర్యపోతూ మురిపెంగా వాడి ప్యాంటు వెనక జేబుమీద లాఠీతో ఒక్కటిచ్చాడు ఎస్సయ్యన్నయ్య. దెబ్బకి పక్కజేబులోంచి కాగితాలకట్ట (అవి) కిందపడింది. చటుక్కున 'అవి' తీసి పర్సులో కుక్కేసుకుంది బుద్ధీశ్వరి.

ooo

కేసు విజయవంతంగా పూర్తయినందుకు సంతోషిస్తూ నిట్టూరుస్తున్న బాలగణేశం చేతికో ఉత్తరం ఇచ్చిపోయాడు పోస్టుమాను.

"శుంఠా! ఏడాదికి మొదటి పండగ వినాయక చవితి. ఆ పండగ ఎవరింట్లో వాళ్ళే చేసుకోవాలని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. కక్కుర్తిపడి తోడల్లుళ్ళిల్లకీ, అత్తగారి తోడికోడళ్ళిల్లకీ వెళ్ళే వాళ్ళని వినాయకుడిలాగే శిక్షిస్తాడు. నీకందుకే ఇన్ని ఎపిసోడ్ల సీరియలయింది. ఇంకనించీ వినాయక చవితి నెప్పుడూ నీ కొంపలో నువ్వే చేసుకో. ఇట్లు నినుగన్న నిర్భాగ్యుడు నీ నాన్న"

ఉత్తరం చదివి కళ్ళనీళ్ళెట్టేసుకున్నాడు గణేశం. తన వల్ల జరిగిన అపరాధానికి వినాయకుడి ముందు వంద గుంజీలు కూడా తీసాడు.

ఆ రాత్రి, అర్ధరాత్రి బాలగణేశం కళ్ళెదురుగా కేలండర్లో వినాయకుడు "వత్సా! వత్సా!" అని పిలిచి లేపాడు.

"స్వామీ! నన్నా! ధన్యుణ్ణి" అన్నాడు నిద్రామెలుకువా కాని స్థితిలో భక్తుడు.

"చూడు నాయనా, దేవుడన్నవాడు మానవుడిని రక్షిస్తాడే కానీ శిక్షించడు. మీ నాన్న రాసింది తప్పు. నీకు మనిషి వల్లనే చిన్న కష్టం వచ్చింది. అందులోంచి నిన్నివతలకి లాగింది నేనే. దేవుణ్ణి" అన్నాడు దేవుడు.

"తెలిసింది స్వామీ తెలిసింది" లెంపలేసుకుని మళ్ళీ గుంజీలు తియ్యబోయాడు.

"ఫర్వాలేదులే పడుకో" అన్నాడు గణపతి.

దైవాజ్ఞ అయ్యింది. పడుకున్నాడు. పొద్దున్నే లేచాక 'నిన్న రాత్రి జరిగింది కలా? మిరకిలా?' అనుకున్నాడు.

"మిరకిలే!" నిర్ధారించాడు.

## నవనీత్ పెళ్లి!

*'శీను వాసంతి లక్ష్మి' సినిమా ద్వారా పరిచయమైన పంజాబీ అమ్మాయి నవనీత్ కౌర్ ఆ తర్వాత కొన్ని సినిమాల్లో హీరోయిన్‌గా కొన్ని చిత్రాల్లో ఐటమ్ భామగా కనిపించింది. ఇటీవల ఆమె సినిమాలు కాస్త తగ్గాయి. ముంబాయికి చెందిన ఓ పారిశ్రామిక వేత్తతో ఆమె వివాహం జరగవచ్చని, అందుకనే సినిమా కెరీర్ గురించి అంతగా శ్రద్ధ కనబరచడం లేదని అంటున్నారు. నవనీత్ పెళ్లి చేసుకుని గృహిణిగా సెటిలవుదామని అనుకుంటున్నట్టుంది. శుభం.*

